## అభయ ఫౌండేషన్‌కు చెక్కు అందజేసిన దేవినేని ధర్మతేజ

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త


ఎమ్మెల్యే మొదటి జీతం చెక్కును అంజదేస్తున్న ధర్మతేజ

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కళ్యాణదుర్గం యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు మార్కెట్ యార్డులో అభయ ఫౌండేషన్ వారికి తన మొదటి నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో బుధవారం ఎమ్మెల్యే మేనల్లుడు దేవినేని ధర్మ తేజ అభయ ఫౌండేషన్ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ తేజ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో యువతకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా డ్రైవింగ్, టైలరింగ్, మొబైల్ రిపేరి, బ్యూటీషియన్, థెరఫిస్ట్ మొదలగు వాటిలో వారికి ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 100 మందికి శిక్షణ ప్రారంభించామని శిక్షణ తీసుకున్న వారు శ్రద్ధగా నేర్చుకుని స్వయం ఉపాధి పొందాలన్నారు.


శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను అందజేసిన దృశ్యం

## ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 04 ప్రభాతవార్త,


కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో భుధవారం ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌మాట్లాడు తూ కమిటీకి పలుపనులగురించి వివరించారు ఆరోగ్యకేంద్రం అబిద్ధికి చేయవల్సిన పనులను చర్చించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ సుమతి, ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, జడ్‌పిటీసి ప్రభావతమ్మ, ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు పాల్గొన్నారు. అనంతరం జడ్‌పిటీసితో కలిసి డాక్టర్ మండల కేంద్రంలోవున్న ఆరోగ్యఉపకేంద్రంను పరిశీలించారు ఆరోగ్యకేంద్రం శిథిలా వ్యవస్థలోవున్న దానిని ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్ళి ఆరోగ్యకేంద్రం మరమ్మత్తులకు ప్రపోజల్ పంపిస్తానని తెలిపారు.

## ప్రతిఒక్కరూ కూలీల శాతం పెంచాలి ఏపిఓ రాజ్యలక్ష్మీ

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 04 ప్రభాతవార్త,


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపిఓ

మండల కేంద్రం లోని ఎంపిడీఓ కార్యాలయంలో ఏపిఓ రాజ్యలక్ష్మీ మండల వ్యాప్తంగా వున్న టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో భుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మాట్లాడుతూ గ్రామాలలో పనికావాలి అన్న ప్రతి ఒక్కరికి ఉపాదికూలి చూపాలని గ్రామాలలో అర్టికల్చర్ రైతులకు సకాలంలో బిల్లులు వచ్చేలా పనిని గుర్తించాలని అన్నారు. ఉపాధిహామి పనిని కూలీలకు కల్పించడంలో సందేహాలు వుంటే టెక్నికల్ అసిస్టెంట్‌లతో సమన్వయం చేసుకొని పనికల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ నందకిషోర్, జేఈ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా చూడండి ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 04 ప్రభాతవార్త,


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈఓపిఆర్‌డి

మండల కేంద్రంలో ఎంపిడీఓ కార్యాలయంలో భుధవారం ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు మండల వ్యాప్తంగా వున్న పంఛాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వర్షాలవల్ల గ్రామాలలో రోడ్లపై మురుగునీరు నిలిచి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు అందుతున్న తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యటించాలని తెలిపారు.

## చెత్త సేకరణకు ట్రాక్టర్ ప్రారంబించిన నాయకులు...

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:


ట్రాక్టర్‌ను ప్రారంబిస్తున్న నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛంద సంస్థ పరిశుభ్రత పరిరక్షణ కోసం మండల పరిధిలోని గోనబావి గ్రామంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా బుధవారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ప్రభుత్వం ద్వారా విడుదల చేసిన ట్రాక్టర్‌ను గ్రామ సర్పంచ్ రాజేష్, టిడిపి నాయకులు దురుగేష్, దొనప్ప, పంచాయితీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో నూతన ట్రాక్టర్‌ను ప్రారంభించారు. గ్రామంలో చెత్త చెదారం సేకరించి గ్రామంలో చివరికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మండల పరిధిలోని పూలకుంట, గోనబావి రెండు పంచాయితీలకు ట్రాక్టరులు వచ్చినట్లు ఈఓఆర్డీ సురేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్, టిడిపి నాయకులు దురుగేష్, దొనప్ప, పంచాయితీ కార్యదర్శి రాజేష్, తిమ్మారెడ్డి, సిద్దనగౌడ, దురుగేష్, తిప్పేస్వామి, ఎంపిటిసి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల(బాలికలు)లో గెస్ట్ ప్యాకల్టీకి దరఖాస్తు చేసుకోండి...

రాయదుర్గం, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలికలు)లో జంతు శాస్త్రము బోధించడానికి గెస్ట్ ఫ్యాకల్టీ నియమకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.విజయభాస్కర్ బుధవారం ఓ ప్రకటనలో పేరొక్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ నందు జంతు శాస్త్రంలో కనీసం 50శాతం మార్కులు కలిగి ఉండాలని, తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో బోధించగల ఆసక్తిగల అభ్యర్థులు కళాశాల ఆఫీస్ నందు తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. ఈ నెల 10వ తేదీన కళాశాల యందు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతాయని ఆయన తెలిపారు.

## అక్రమంగా ఇనుప ఖనిజాన్ని దొంగతనం చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవడం దారుణం...

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:


మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సిబిఐకి వ్రాసిన లేఖ

మండలంలోని ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి చెందిన మైనింగ్ లీజు ఏరియా నుండి అక్రమంగా ఇనుప ఖనిజాన్ని కొందరు వ్యక్తులు దొంగతనం చేసి దగ్గరలోనే ఉన్న స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలకు అమ్మిన విషయానికి సంబంధించిన ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని మాజీ ఎమ్మెల్యే, బిజెపి పార్టీ నాయకులు కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ శాఖల అధికారులకు తెలిసినా కూడా, మీడియాలో వార్తలు వచ్చినప్పటికి కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారన్నారు. తుక్కును దొంగతనం చేసినటువంటి వారిపై కేసు నమోదు చేశారు కానీ వందల లారీలతో కోట్ల రూపాయలు విలువ చేసే వేలకు వేలు టన్నుల ఇసుప ఖనిజాన్ని అక్రమంగా తరలించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీనికి సంబంధించి బుధవారం నాడు సిబిఐ డైరెక్టర్‌కి పూర్తి వివరాలతో లేఖ వ్రాయడం జరిగిందన్నారు. ఇలా అక్రమంగా ఇనుప ఖనిజాన్ని తరలించేందుకు అవకాశం ఉన్నట్లు ముందస్తుగా ఇంతకుముందే ఉత్తరం వ్రాయం జరిగిందని తెలిపారు. అయినప్పటికి అక్రమంగా ఇనుప ఖనిజాన్ని దొంగలించి అక్రమంగా తరలించారు కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని ఇప్పుడు సిబిఐ డైరెక్టర్‌ని కోరడం జరిగిందన్నారు. తదుపరి చర్యగా ఈ విషయానికి సంబంధించి హైకోర్టులో లేదా సుప్రీం కోర్టులో కేసు వేయడం జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ


విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం...

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:

మండల పరిధిలోని హెచ్.సిద్దాపురం ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌరీశంకర్ ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్య కమిటి ఛైర్మెన్ బి.గంగాధర్ చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గౌరీశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను చక్కగా ఉపయోగించుకోవాలని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు గుడ్లు, రాగిజావ, చెక్కిలు, మెనుతో కూడిన మంచి పౌష్టికాహార భోజనం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, బూట్లు, బెల్టులు, ప్రభుత్వం అందించిన ప్రతి ప్రయోజనాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:


ప్రమాదంలో మృతి చెందిన బొమ్మలింగప్ప

మండల పరిధిలోని కల్యం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన బొమ్మలింగప్ప(70) మృతి చెందినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బొమ్మలింగప్ప మంగళవారం రాత్రి తన ఇంటి వద్ద నుండి టీ తాగడానికి రోడ్డు మీదకి వస్తుండగా బళ్లారి వైపు నుండి రాయదుర్గం వైపు పోతున్న లారీ అతివేగంగా, అజాగ్రత్తగా వస్తూ నడుచుకుంటూ వెళుతున్న బొమ్మలింగప్పను లారీ ఢీ కొనడంతో తీవ్ర రక్తదాయం అయ్యిందన్నారు. దీంతో వెంటనే స్థానికులు రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారన్నారు. ఈ సంఘటనపై మృతుని కొడుకు సుంకప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.. సీఐ జయానాయక్

రాయదుర్గం, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ జయానాయక్

వినాయక ఉత్సవాలల్లో ఎటువంటి అపస్కృతి చోటుచేసుకోకుండా ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ద వహించాలని రాయదుర్గం అర్బన్ సిఐ జయానాయక్ సూచించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఫణికుమార్, ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పతో కలిసి వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ జయానాయక్ మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటు మొదలు నిమజ్జనం వరకు అంతా ప్రశాంతంగా జరిగేలా మండపాల నిర్వాహకులు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాల వద్ద ఎవరికి ఇబ్బందులు కలిగించ కూడదని, డిజేలు, లోడ్‌స్పీకర్లు వాడరాదని, అశ్లీల పాటలు, నృత్యాలు జరుగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. 24 గంటల పాటు సెక్యూరిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాలలో తప్పనిసరిగా ఇద్దరు వ్యక్తులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన గుమ్మనూరు నారాయణ

గుత్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని పెద్దొడ్డి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఫ్లోరైడ్ రహిత తాగునీటిని అందించాలని సూచించారు. అనంతరం అప్పర్‌ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేశారు. భోజన ఏజెన్సీకి వంట చేసేందుకు గ్యాస్ సిలిండర్ లేకపోవడంతో ఆయన ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.


వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

### - శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రత్న


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి రత్న

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రత్న కోరారు. బుధవారం పట్టణంలోని కెవిఆర్ ఫంక్షన్‌హాల్‌లో సర్వమతాల వారితో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి రత్న మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో వుంచుకుని వినాయకచవితి వేడుకలు అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. మన దేశ సంస్కృతి ఎంతో గొప్పదని అన్ని మతాల వారు కలిసి వుండే దేశం అంటే భారతదేశమన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లిన ఎక్కడికి వెళ్లినా అందరూ దేవుళ్ల వుంటారని గతంలో పీర్ల పండుగను అందరూ కలిసి చేసుకున్నట్లుగా ఇప్పుడు కూడా వినాయకచవితి వేడుకలు ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి చేసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఎత్తు పరిమితికి మించి వుండరాదని, నిమజ్జనం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పండుగ సందర్భంగా డిజెలకు స్వస్తి పలికి మహిళలు, చిన్నారులు, యువకులు కల్చరల్ స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని దాని ద్వారా ఐకమత్యం మరింత పెరుగుతుందన్నారు. వినాయకుని విగ్రహాల ఏర్పాటు వద్ద విద్యుత్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలు పొందాలన్నారు. ఫైర్, విద్యుత్, ఆర్‌అండ్‌బి, తదితర శాఖల అధికారులు అందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. వేడుకల సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని వారే పూర్తి బాధ్యత వహించే విధంగా చూసుకోవాలన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలకు తావులేకుండా హిందూపురం అంటే శాంతిపురంగా నిలవాలని ఎస్‌పి కోరారు. ఈ సమావేశంలో డిఎస్‌పి మహేష్, సిఐలు రాజగోపాల్‌నాయుడు, ఆంజనేయులు, కరీం, సర్వమతాల పీస్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

### - 7 కిలోల గంజాయి, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం - జిల్లా ఎస్‌పి రత్న


వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి రత్నం

హిందూపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

అంతర్‌రాష్ట్ర గంజాయి ముఠా సభ్యులను హిందూపురం అప్‌గ్రేడ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించి బుధవారం హిందూపురం అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్‌లో జిల్లా ఎస్‌పి రత్న మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సుమంత్‌కుమార్‌సింగ్, రజ్జన్, బీహార్ రాష్ట్రానికి చెందిన దీపక్‌కుమార్, కృష్ణారాయ్, హిందూపురం మున్సిపాలిటీ సడ్లపల్లికి చెందిన మురళీమోహన్‌రెడ్డిలు పారిశ్రామికవాడల్లో గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం మేరకు హిందూపురం డిఎస్‌పి మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఐదు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 7 కిలోల గంజాయి, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు. జిల్లాలో గంజాయి పూర్తిగా నిర్మూలించే విధంగా చర్యలు చేపట్టడమే కాక గంజాయి విక్రయదారులపై ఉక్కుపాదం మోపుతామని ఎస్‌పి హెచ్చరించారు. ఈ కేసు ఛేదింపులో కీలకంగా వ్యవహరించిన అప్‌గ్రేడ్ సిఐ ఆంజనేయులు, సిబ్బందిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో డిఎస్‌పి మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటిలో ఆహారంతోనే ఆరోగ్యం - డాక్టర్ కేశవులు


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కేశవులు

హిందూపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఇంటిలో అమ్మ వండిన ఆహారంతోనే ఆరోగ్యం అని బజారులో దొరికే ఆహార పదార్థాలు తినరాదని ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కేశవులు సూచించారు. పట్టణంలోని రహమత్‌పురంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమం చిన్నపిల్లల వైద్యుల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. హానికరమైన రసాయనాలతో కూడిన బజార్లలో తిండి పదార్థాలకు దూరంగా వుండాలని, శీతల పానీయాలు, జంక్‌ఫుడ్ తీసుకోరాదన్నారు. మొబైల్‌ఫోన్‌కు దూరంగా వుండాలని, వ్యాయామం చేయాలని, అందుబాటులో వున్న సీజనల్ పండ్లు తినాలని, రాత్రి 10 గంటలకు అంతా నిద్రపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదినారాయణ, పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా పట్టణాధ్యక్షురాలిగా లక్ష్మీ


నియామకపత్రం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చా హిందూపురం పట్టణాధ్యక్షురాలుగా లక్ష్మీ గంగాధర్‌ను నియమించినట్లు ఆ పార్టీ పట్టణాధ్యక్షులు కరణం నగేష్‌బాబు, తెలిపారు. ఈ మేరకు బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్ నియామకపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, మహిళా నాయకులు లక్ష్మీగంగాధర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు షర్మిల

బెలుగుప్ప, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త


తహశీల్దారు షర్మిల

మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో బుధవారం నూతనంగా తహశీల్దారుగా షర్మిల పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. గతంలో ఆత్మకూరు మండలంలో పని చేస్తున్నారని, బదిలీ కావడం వల్ల ఈ మండలానికి వచ్చానని, ప్రజల సమస్యలు, విద్యార్థుల సమస్యలు, రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. అందులో భాగంగా తెలుగుదేశండల నాయకులు పెద్ద తిప్పయ్య, మల్లికార్జున, సర్పంచులు వెంకట నాయుడు, రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు తిమ్మప్ప, దామోదర, మండల కన్వీనర్ ప్రసాద్ తదితరులు పాల్గొని తహశీల్దారుకి దుశ్శాలువాతో సన్మానించారు.


తహశీల్దారు షర్మిలను సన్మానిస్తున్న టిడిపి మండల నాయకులు

## ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు

బెలుగుప్ప, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త


సైన్స్ ఉపాధ్యాయులు ఉమా శంకర్


హిందీ ఉపాధ్యాయులు శ్రీనివాసులు

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న జీవ శాస్త్ర అధ్యాపకులు, హిందీ ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డు రావడం వల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## విశ్రాంత ఎంఇఓ వీరన్న రోడ్డు ప్రమాదంలో మృతి

కంబదూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త


విశ్రాంత ఎంఇఓ వీరన్న

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ ఈరన్న బుధవారం వ్యక్తిగత పనులు నిమ్మితం కారులో పావగడ వైపు వెళ్తుండగా కెంచమ్మనహళ్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు అదుపుతప్పి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు బెంగుళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు వారు తెలిపారు. అయితే ఈ ప్రమాదంలో గాయపడిన మృతుడిని తమ్ముడు చిక్కిరప్ప, డ్రైవర్ సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. కారు అదుపు తప్పడంతోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

## అంగరంగ వైభవంగా షిడి మహోత్సవం

### అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలవ....


ప్రత్యేక అలంకరణలో ఉన్న మారెమ్మ దేవి...


అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:

పట్టణంలోని కోట ప్రాంతంలో మహిమానీతమైన మారెమ్మ అమ్మవారి షిడి మహోత్సవం బుధవారం సాయంకాలం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుండి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సాయంకాలం 5గంటలకు అమ్మవారి షిడి మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి జంతు భలులు అమ్మవారికి సమర్పించి, వేపచీరలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సాయంకాలం స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తెదేపా శ్రేణులు ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ షిడి మహోత్సవానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండే కాకుండా పట్టణం మరియు కర్ణాటక రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రమాదంలో గాయపడిన ఎన్‌టిఆర్ అభిమానికి ఆర్థికసాయం

గుత్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త


ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని బేతాపల్లి గ్రామానికి చెందిన సుదర్శన్ అనే జూనియర్ ఎన్‌టిఆర్ అభిమాని రోడ్డు ప్రమాదంలో గాయపడంతో అభిమాన సంఘం నాయకులు చేయూతగా నిలిచారు. ఎన్‌టిఆర్ అభిమాన సంఘం రాష్ట్ర కన్వీనర్ సురేంద్రచౌదరి, రాయలసీమ కన్వీనర్ తిరుపాల్, పట్టణాధ్యక్షులు రాజు చేతులు మీదుగా బుధవారం అతని కుటుంబానికి 70 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. భవిష్యత్తులో అభిమాని కుటుంబానికి అండగా వుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, సాధిక్, బాల, తదితరులు పాల్గొన్నారు.

## 25మంది పై కేసు నమోదు...

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల పరిధిలోని కల్యం గ్రామంలో జరిగిన ఘర్షణలో 25మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు కల్యం గ్రామంలో మంగళవారం సాయంకాలం 7.30గంటల సమయంలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విషయంలలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి ఆటోలో తీసుకుని పోయే విషయంలో ఇరువర్గాలకు చెందిన వారు ఘర్షణ పడిన విషయంలో మొత్తం 25మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

# ఇసుక రవాణాలో నిబంధనలు ఖచ్చితంగా పాటించండి - జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:
ఇసుక రవాణ విషయంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందేనని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జిల్లాలో ఉచిత ఇసుక కార్యకలాపాలపై లైన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ధర్మవరం డిఎస్పి, ఆర్‌డిఓ భాగ్యరేఖ,జిల్లా మైన్స్ అధికారి రామ్మోహన్ తదితరులతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిపిఎస్ కలిగి ఉండి గనుల శాఖ వద్ద రిజిస్టర్ చేసుకున్న వాహనాల్లోనే ఇసుక రవాణను అనుమతించాలన్నారు. ఇసుక వినియోగదారుల బుకింగ్, రవాణ వ్యవస్థలను మరింత సులభతరం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టాక్ యార్డు ఉండిఇసుకను తీసుకోవాలని, సాధారణ వినియోగదా రులుసొంతంగా వాహనాలు పంపించ వచ్చని, ప్రభుత్వం సమకూర్చిన వాహనంలోనే డిలవరీ కావాలనుకుంటే బకింగ్ సమయంలోనే ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వాహనం, దూరాలను బట్టి రవాణా చార్జీలను జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిఎల్ఎస్ ఎసి) నిర్ణయిస్తుందన్నారు. బల్క్ బుకింగ్‌దారులు సొంత వాహనాలు సమకూర్చుకోవాలని, సరఫరా చేసే వాహనాలకు 'ఉచిత ఇసుక రవాణ' బ్యానర్లనుతగిలించుకోవాలని, రీచ్‌లు, స్టాక్ పాయింట్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించుకోవాలని అధికారులు ఆదేశించారు. ఆర్‌డిఓ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు. గురువారం ధర్మవరం డివిజన్ కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించ డం జరు గుతుందని, ప్రతి స్టాక్ యార్డు నందు పోలీసు, రెవె న్యూ, మైనింగ్ శాఖ అధికారులు ఉండాలన్నారు. రాత్రిళ్ళు ఎలాంటి వాహనాలు అనుమతిం చరాదని, ఈ నెల 6వ తేదిన గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇసుక బుకింగ్ ఎలా నిర్వహిం చుకోవాలన్న దానిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని మైనింగ్ శాఖ ఎడిని ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డు నందు ఎలాంటి వాహనం ఉండరాదని, చెక్‌పోస్టు నుండి ఇసుక రవాణ యార్డ్ నుండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, చార్జి నెంబర్ వెహికల్ నెంబర్ మ్యాచింగ్ కలిగిఉండాలన్నారు. ఇసుక రవాణ చార్జీలు వినియోగదారులకు భారం కాకుండా చూడాలని, రవాణ ధర కంటే ఎక్కువ వసూలుచేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పిబిసి డ్యాం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రాజశేఖర్, జలవనరుల శాఖ ప్రతినిధి ఎం.మల్లికార్జున, ఎస్.నాగరాజు, నరేష్,ఎస్‌సి ఈ.మోహన్ రెడ్డి, ధర్మవరం ఆర్‌డిఓ వెంకటశివసాయి, ఎస్‌సి ఆర్‌డబ్ల్యూఎస్ ఎ మల్లికార్జునప్ప, హిందూపురం ఆర్‌డిఓ కరుణసాగర్ రెడ్డి, డిఎస్‌పిలు, సిఐలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు దిశానిర్దేశ్యం చేస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

# అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేసి క్రీడా స్థలాన్ని కాపాడండి - ఎన్‌జిఒలు

యాడికి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త
అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేసి క్రీడా స్థలాన్ని కాపాడాలని మండల తహశీల్దార్ కార్యాలయంలో యాడికి ఎన్‌జిఒలు తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాడికిలోని సర్వేనెంబర్ 513లో వున్న 10 సెంట్ల స్థలాన్ని అధికా రులు గతంలో ఎన్‌జిఒలకు కేటాయించారని ఆ ప్రాంతంలో క్రీడాకారులు బ్యాడ్మింటన్ మైదానాన్ని తయారు చేసుకుని ఆడుకుంటున్నారన్నారు. ఈ మైదానంలో ఆడిన క్రీడా కారులు జాతీయ స్థాయిలో మెరిశారన్నారు. అంతేకా కుండా పలు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. ఓ అక్రమదారుడు అక్రమ కట్టడం నిర్వహి స్తుండడంతో పంచాయతీ అధికారులకు సమస్య వివరించినట్లు తెలిపారు. వినతి పత్రం కూడా అందచేసినట్లు పేర్కొన్నారు. అయితే అక్రమదారుడు మధ్యవర్తి ద్వారా తమ నిర్మాణాలను అడ్డుకోరాదని, తెలుపుతుండడం విడ్డూరంగా వుందని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వారు తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఒలు పాల్గొన్నారు.


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎన్‌జిఒలు

# గణేష్ ఉత్సవ కమిటీలు నిబంధనలు పాటించాలి - సిఐ


మాట్లాడుతున్న సిఐ ఈరన్న

యాడికి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని ఎం పిడిఓ సమావేశ భవనంలో సిఐ ఈరన్న, ఎంపిడిఓ లక్ష్మి నారా యణ ఆధ్వర్యంలో బుధవారం ఆయాశాఖల అధికా రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గణేష్ ఉత్సవ కమిటీ లు, వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు తప్పకుండా పాటిం చాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వ యంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని సిఐ సూచించారు. వినాయక విగ్రహాలు ఎత్తు పరిమితికి లోబడి వుండాలని, డిజెలు ఏర్పాటు చేయ రాదన్నారు. సౌండ్‌బాక్స్‌లు మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. ఆధ్యాత్మిక పాటలు మాత్రమే మండపాల వద్ద పెట్టుకోవాలని, నృత్యాలు చేయరాదని, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ అధికారుల సహాయ సహకారాలు తీసుకోవాలని తదితర సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా రేషన్ పంపిణీ చేపట్టాలి

## - ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి


రేషన్ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు అంది స్తున్న రేషన్ సరుకులను పారదర్శకంగా పంపిణీ చేయా లని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు డీలర్లకు సూచించారు. మండలంలోని డబురువారి పల్లిలో బుధవారం డీలర్ ఎద్దుల సునీత ప్రభుత్వ చౌక ధాన్యపు డిపో కేంద్రాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఉచితంగా నిత్యావసర సరుకులు అందచేస్తోందన్నారు. పేదలకు అందించే నిత్యావసర సరుకులు పక్కదారి పట్టకుండా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా డీలర్ల వ్యవహరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ రంగనాయకులు, మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర, జడీ ్పటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, నాయకులు జెరిపిటి అంజినప్ప, డాక్టర్ జాకీర్ అహ్మద్, బడిశం రామాంజినేయులు, కొండే ఈశ్వరయ్య, తుమ్మల మహబూబ్‌బాష, నిజాం, అంజిన్‌రెడ్డి, సాంబ శివారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, జౌళి బాబా, కరుణాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, శివా రెడ్డి, ఆనంద్‌రెడ్డి, డ్రైవర్ జయచంద్ర, ఆనంద్, తారా నాథ్, సూరి, జగదీష్, అనిల్, అమీర్, జెరిపిటి ప్రసాద్, విజయ్‌కుమార్, శ్రీరాములు, గంగిరెడ్డి, దాము, వెంకటరమణ, అబ్లూ, కుమార్ రాయల్, ఉంట్ల మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధికి బాటలు

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త
ప్రజల సహకారంతో గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్‌గా న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి ఎన్నికైన సందర్భంగా బుధవారం కౌన్సిల్‌హాల్‌లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో పాటు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణస్వామిని ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేవలం 30 రోజుల ముందు గుంతకల్లుకు వచ్చిన నన్ను ప్రజలు ఆదరించి గెలిపించడాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టి, ఎన్‌డిఎ ప్రభుత్వ సహకారంతో కులమతాలు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో వుంటానని అక్కచెల్లెమ్మలకు తనవంతు సహాయసహకారాలు అందిస్తానన్నారు. ప్రధానంగా తమ పార్టీకి మెజార్టీ కౌన్సిలర్లు లేకపోయినా స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్‌గా కృష్ణారెడ్డి పేరు ప్రతిపాదించిన వెంటనే వైసిపి కౌన్సిలర్లు కూడా నాపై నమ్మకం వుంచి ఎన్నికకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు. పట్టణంలోని 35వార్డుల్లో ప్రధాన సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. పట్టణం లో నాలుగు పార్కులు వున్నా కేవలం ఒకటి మాత్రమే అందు బాటులో వున్నట్లు తన దృష్టికి వచ్చిందని మిగిలిన పార్కులను అభివృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే తెలియచేశారు. టిడిపి పట్టణాధ్యక్షులు బండారు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# ఉరవకొండ మండలంలో అస్తవ్యస్థంగా ప్రజా పంపిణీ వ్యవస్థ..!

## - ఎఫ్‌పీ షాపులవద్ద బారులుతీరుతున్న రేషన్‌కార్డు లబ్దిదారులు - రేషన్ కార్డుల కేటాయింపుల మార్పుతో లబ్దిదారుల ఇబ్బందులు - ఎండియూ వాహనాలు ఎప్పుడొస్తాయో కూడా తెలియని దుస్థితి

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త
ఉరవకొండ మండలంలో ప్రజా పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. దీంతో రేషన్‌కార్డు లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రేషన్‌కార్డు లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న బియ్యం మాత్రమే పంపిణీ జరుగుతుండగా ఈనెల ఒక్కో రేషన్‌కార్డుకు అరకేజీ చొప్పున చక్కెరను అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇంటింటి రేషన్ పంపిణీ చేసే ఎండీయూ వాహనాల వ్యవస్థను ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందో లేక రద్దు చేస్తుందో స్పష్టత లేకపోవడం వాహనాలు వీధుల్లోకి ఎప్పుడొస్తాయో ఎప్పుడెళ్తాయో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రేషన్ కార్డు లబ్దిదారులు గతంలో మాదిరిగానే ఎఫ్‌పీ షాపులవద్ద బారులుతీరి కనిపిస్తున్నారు. రేషన్ కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు పడిగాపులు పడాల్సి వస్తోంది. అయితే ఎఫ్‌పీ షాపులవద్దకు వెళ్లిన రేషన్‌కార్డు లబ్దిదారులందరికీ కూడా రేషన్ అందని పరిస్థితులు నెలకొన్నాయి. మీ కార్డు మా షాపు పరిధిలో లేదు..మరొక షాపుకు మార్చారు అక్కడికెళ్లండని కొందరు డీలర్లు చెబుతుండటంతో లబ్దిదారులు అవస్థలు పడాల్సి వస్తోంది. 1వ తేదీ నుండి 18వ తేదీ వరకు కూడా ప్రజలకు రేషన్ పంపిణీ చేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతుండగా క్షేత్రస్థాయిలో మాత్రం కేవలం నాలుగైదు రోజులు మాత్రమే పంపిణీ చేసి మావద్ద బియ్యం స్టాక్ లేదని కొందరు డీలర్లు చేతులెత్తేస్తుండటంతో రేషన్‌కార్డు లబ్దిదారులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోవాల్సి వస్తోంది. దాదాపు ఆరేడు నెలలుగా మండలంలో ప్రజా పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారినా దాన్ని సరిచేసే ప్రయత్నం చేసేవారే కరువ య్యారు. ఎండీయూ వాహనం ఎప్పుడొ స్తుందో, ఎఫ్‌పీ షాపులు ఎప్పుడు తీస్తారో ఎన్నిరోజులు రేషన్ పంపిణీ చేస్తారో కూడా తెలియక రేషన్‌కార్డు లబ్దిదారులు అవస్థలు పడాల్సి వస్తోంది. ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న రేషన్ పంపిణీపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని సక్రమంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరుతున్నారు.

**సీఎస్‌డీటీ వివరణ :** ఈ విషయమై సీఎస్‌డీటీ ఎం.నరేష్‌కుమార్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ఎండీయూ వాహనాలు స క్రమంగా తిరగడంలేదన్నది వాస్తవమని అయితే ఎండీయూ అపరేటర్లు ఎఫ్‌పీ షాపులవద్దే పంపిణీ చేస్తున్నారన్నారు. 4వ తేదీ వరకు మండలంలో 23,311 రేషన్‌కార్డులకుగాను 7,161 కార్డులకు (31శాతం) రేషన్ పంపిణీ జరిగిందన్నారు. రేషన్‌కార్డు లబ్దిదారులకు ఈనెల ఉచిత బియ్యంతోపాటు అరకేజీ చక్కెర కూడా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.


ఎఫ్‌పీ షాపు ముందు సంచులను వరుసగా పెట్టిన దృశ్యం


ఎఫ్‌పీ షాపు ముందు సంచులన వరుసగా పెట్టిన దృశ్యం

# పౌష్టికాహార మహోత్సవం విజయవంతం


కార్యక్రమంలో పాల్గొన్న గర్భవతులు, బాలింతలు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త
అనంతపురం పరిధిలోని చంద్రబాబు కొట్టాల్‌లోని అంగ న్‌వాడి కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో రక్తహీనత కలిగిన మహి ళలు, బాలింతలు, గర్భవతు లు వారి కుటుంబసభ్యులు పా ల్గొన్నారు. వీటిని నిరోధిం చేందుకు అంగన్‌వాడి కార్యకర్తలు పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఝాన్సీరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, కవిత, కె.శ్రీదేవి, నాగమణి, పద్మజ, హెల్పర్ ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల కమిటీ చైర్మెన్‌లకు, సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లకు అవగాహన కార్యక్రమం


పాఠశాలల నాణ్యతలపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ తిరుపాల నాయక్

నల్లచెరువు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:
మండల విద్యాధికారి కార్యాల యం నందు బుధవారం ఎంఈఓ తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అభి వృద్ధి అధికారి శకుంతల హాజ రయ్యారు. మండలంలోని అన్ని విధాలుగా ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత, కెజిబివి, ఏపి మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల కమిటీచైర్మెన్‌లకు, మండలంలోని గ్రామ సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరియు పాఠశాలలోని మరుగుదొడ్లపై తనిఖీ, వాటి నాణ్యతలను మెరుగుపరుచుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి మండల విద్యాధికారులు అవగాహన కల్పించారు. ప్రతి సోమవారం, గురువారం గ్రామ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు, బుధవారం మరియు శుక్రవారం పాఠశాల కమిటీ చైర్మెన్‌లు పాఠశాలను సందర్శించాలని, మధ్యాహ్న బడి భోజనం మరియు పాఠశాలలోని మరుగుదొడ్లని పరిశీలించాలన్నారు. అలాగే ఫోటోలను యాప్‌లో నిక్షిప్తం చేయాలని, అదేవిధంగా ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి ఆయాలు ఉన్నారనీ, అలాగే ప్రభుత్వం వారు వాటి శుభ్రతకు టిఎంఎఫ్ పేరుతో అన్ని రకాల కెమికల్స్ మరియు క్లీనింగ్ టూల్స్ సరఫరా చేస్తున్నారని, పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోతే వాటిని ఉపయోగించకపోవడం వలన విద్యార్థులు అనారోగ్యం భారిన పడే అవకాశం ఉందన్నారు. పిల్లలు డ్రాప్‌ఔట్స్ పెరుగుతానీ, వీటిపై జాగ్రత్తలు పాటించి అరికట్టే విధంగా గ్రామ సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లకు పాఠశాల కమిటీ చైర్మెన్‌లకు బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాధా

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : మండలంలోని తంగేడుకుంట గ్రామానికి చెందిన టి రాధా సైన్స్ ఉపాధ్యాయురాలు ఉత్తమ ఉపాధ్యాయు రాలుగా అవార్డు ఎంపికయ్యారు. సదరు టీచర్ రాధా భౌతిక శాస్త్ర బోధనలో విన్నూత విధానాలు అనుసరిస్తూ విద్యార్థులకు చక్కటి బోధనలు చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచే విధంగా ప్రయోగాలు చేయించినందు విద్యాశాఖ అధికారులు ఉత్తమ ఉపాధ్యా యురాలు అవార్డు ప్రకటించారు. అవార్డు వచ్చిన సందర్భంగా ఏపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు రామ్‌కుమార్, ఉపాధ్యాయులు చంద్రమౌళి, గణేష్, సునీల్‌రెడ్డితో పాటు మిత్రులు ఉపాధ్యాయురాలుకు శుభాకాంక్షలు తెలిపారు.


ఉపాధ్యాయురాలు రాధా

# నూతన ఆర్టీసి బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే

రాయదుర్గం, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:
పట్టణంలోని రాణిసత్రంలో రాయదుర్గం-అనంతపురం నూతన ఆర్టీసి బస్సు సర్వీసును స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బుధవారం టెంకాయకొట్టి సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నూతన బస్సు సర్వీసును రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రాయదుర్గం ఆర్టీసి డిపో నుండి భవిష్యత్తులో ఎక్కువగా అంతరాష్ట్ర సర్వీసులను, ప్రతి గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యాన్ని కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాయదుర్గం-అనంతపురం వరకు తిరిగే ఎక్స్‌ప్రెస్ సర్వీసును ప్రారంభిస్తున్నామన్నారు.

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య అంతరాష్ట్ర సర్వీసుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాయ దుర్గం బళ్ళారికి ఆరు సర్వీసులు నడుస్తున్నాయని, మరో రెండు అధనంగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నడపడానికి కర్ణాటక కెఎస్‌ఆర్టీసి అధికారులతో కూడా మాట్లాడటం జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాల అధికారులు మాట్లాడుకొని బళ్ళారి, బెంగళూరు ప్రాంతాలకు ఎక్కువ సర్వీసులు నడిచే అవకాశం ఉంటుం దన్నారు. రాయదుర్గం నుంచి హైదరాబాద్, చెన్నై, తిరుపతి, విజ యవాడ సుదర్ఘా ప్రాంతా లకు తిరుగుతున్న సర్వీసులకు కొత్త బస్సులు కూడా తీసుకురా వడానికి ఆర్‌ఎంకు, ట్రాన్స్‌పోర్టు మినిస్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. తర్వలోనే మరో నాలుగు కొత్త బస్సులు రాయ దుర్గంకు తీసుకువచ్చి ప్రమాణి కుల సౌకర్యాలు మెరు గుప రచడానికి ప్రయత్నాలు చేస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్టీసి డిఎం సురేష్, పట్టణాధ్యక్షుడు రాజు, తెదేపా నాయకులు మహబూబ్‌బాషా, గాజుల వెంకటేశులు,పురుషోత్తం, బిఎం.నాదల్ తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



నూతన బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

# గణేష్ విగ్రహాల మండపాలకు అనుమతులు తప్పనిసరి


నిమర్జనంకు సంబంధించిన కరపత్రాల ద్వార గ్రామ ప్రజలకు తెలియజేస్తున్న ఎస్సై కెయం లింగన్న

నల్లచెరువు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు బుధవారం గణేష్ విగ్రహాల ఏర్పాట్లపై ఎస్సై కెయం లింగన్న సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమా వేశానికి తహసిల్దార్ రవికుమార్, మత గురువులు అమీర్ హజరత్, గ్రామ ప్రజలు హాజర య్యా రు. ఈ సందర్భ ంగా ఎస్సై కె యం లింగన్న మాట్లాడుతూ వినాయక చవితి, వినాయక నిమర్జనాలకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్ నందు ప్రెస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామనీ, విగ్రహాల ఏర్పాటులో ఉన్నటువంటి నియమ నిబం ధనలకు గ్రామ ప్రజలు పాటించాలన్నారు. కరపత్రాలు పంచి సింగిల్ విండో పద్ధతి ద్వారా పోలీస్‌ల అనుమతి తప్పనిసరిగా తీసుకొని తగిన జాగ్రత్తలతో గణేష్ మండపాలు ఏర్పాటు, గణేష్ మండల సెక్యూరిటీ విషయంలో అనుమతులు, గణేష్ ఊరేగింపు నందు వాహనాలు తదితర వివరాలు అన్నిటినీ తెలియజేయాలన్నారు. అన్ని మతాల వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పండుగను సజావుగా జరుపుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.


## మహాజన సభ మీటింగ్ నోటీసు

22-09-2024 తేదీ ఆదివారము ఉ. 10.30 గంటలకు అనంతపురం పట్టణము సుభాష్ రోడ్డు నందు గల అనంతపురము కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రధాన కార్యాలయము నందు మహాజన సభ ఏర్పాటు చేయడమైనది. ఈ మహాజన సభ సమావేశమునకు సభ్యులందరూ తప్పని సరిగా హాజరు కావలసినదిగా కోరడమైనది.

**చర్చనీయాంశములు :**

1. 2023-24 సం॥ ఆడిట్ నివేదికను ఆమోదించుట
2. 2023-24 సం॥ అంచనాకు మించిన ఖర్చులను ఆమోదించుట
3. 2023-24 సం॥ నికర లాభమును బైలా మేరకు పంపిణీ చేయుట
4. ఇతరములు అధ్యక్షులు వారి అనుమతితో.

**గమనిక:**
షేర్ ధనము కలిగిన సభ్యులు సేవింగ్ ఖాతాను కలిగి యుండవలెను. సేవింగ్ ఖాతాలు లేని సభ్యులు వెంటనే అకౌంట్ ఓపెన్ చేయవలెనని కోరుచున్నాము.

స్థలము : అనంతపురం
తేది : 04-09-2024

సం//- ముఖ్యకార్యనిర్వహణాధికారి
ది అనంతపురము కో ఆపరేటివ్
అర్బన్ బ్యాంకు లిమిటెడ్, అనంతపురము


# జాతి నిర్మాత గురువును గౌరవిద్దాం

## - ఎస్ఆర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త
ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌బిఎన్ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్‌నారాయణ, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్‌కుమార్, జయమారుతిలు సెంట్రల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎస్ఎ కోరి, డీన్ ఆచార్య షీలారెడ్డి, రాజనీతిశాస్త్ర విభాగాధిపతి ఆచార్య జి.రామ్‌రెడ్డి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య హనుమ కెన్నెడీ, విజిటింగ్ ప్రొఫెసర్ వివిఎన్ రాజేంద్రప్రసాద్, గరికపాటి గురజాడ, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదన్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 5వతేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందని వారు పేర్కొన్నారు. అనంతరం యూనివర్సిటీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు జగ్గ రఘు, ప్రగతిపథం యూత్ అసోసియేషన్ సభ్యులు వై.పవన్, రెడ్‌క్రాస్ వాలంటీర్ మహేంద్ర, రాజ, తదితరులు పాల్గొన్నారు.


సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# వరదబాధితుల సహాయర్థం విరాళాల సేకరణ

## - రూ 22 వేలు సేకరించిన సచివాయల ఉద్యోగులు


విరాళాలు సేకరిస్తున్న సచివాలయ ఉద్యోగులు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : విజయవాడ వరదబాధితులను ఆదుకునేందు గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులు ఆపన్న హస్తం అంది ంచారు. గ్రామవార్డు సచివాలయ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ప్రజల నుంచి రూ 22,779 విరాళాలు సేకరించారు. ఆ నిధులను సిఎం రిలీఫ్ ఫండ్‌కు పంపినట్లు సచివాలయ ఉద్యోగులు తెలిపారు. ఇతోధికంగా విరాళాలు అందించిన ప్రజలకు కృతజ్ఞ తలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ కన్వీనర్ జయ చంద్ర, నాయకులు ఆంజన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, సచివాలయ ఉద్యోగులు రామలింగారెడ్డి, హరీష్, ఓమ్‌ప్రకాష్, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా స్థాయి గురుపూజోత్సవం వేడుకలు

## ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా విద్యాశాఖ - ప్రజా ప్రతినిధులను స్వయంగా ఆహ్వానించిన డీఈవో,ఏపీసీ,ఏసీ - అవార్డుల సంఖ్యను 63కు పెంచి హామీని నిలబెట్టుకున్న డీఈవో

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఈనెల 5వ తేదీ డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గురుపూజోత్సవం (టీచర్స్ డే) వేడుకలను నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో ఉదయం 10 గంటలను నిర్వహిస్తునట్లు డీఈవో బి.వరలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, సభ్యాక్షులుగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, విశిష్ఠ అతిథు లుగా జెడ్పీ ఛైర్మెన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహమ్మద్ వసీం, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, హిందూపురం ఎంపీ బి.కె.పార్థ సారధి, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, ఎస్.మంగమ్మ, ఎం.వి.రామచంద్రారెడ్డి, బి. రామ గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాములు, అమిలినేని సురేంద్రబాబు, బండారు శ్రావణి శ్రీ, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీ వైస్ ఛైర్మెన్‌లు నాగరత్నమ్మ, కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, ఆత్మీయ అతి థు లుగా జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జేసీ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, జెడ్పీ సీఈవో ఓబుళమ్మ, ఆర్జేడీ కె.శామ్యూల్ హాజరవుతారన్నారు. మంగళవారం, బుధవారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడానికి డీఈవో బి.వరలక్ష్మి, ఏపీసీ నాగరాజు, ఏసీ గోవింద నాయక్, కార్యాలయం సిబ్బంది, కమిటీ సభ్యులు అంతా కలిసి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంలు అందజేసి ఆహ్వాన పత్రాలు అం దజేసి ఆహ్వానించారు. గతంలో ఎన్నడులేని లేనివిధంగా పరీక్షల విభాగం ఏసీ, తన సిబ్బందితో కలిసి ఈ వేడుకలను విజయవంతం చేయడానికి కదం తొక్కారు.

**ఇచ్చిన మాట ప్రకారంగా అవార్డుల సంఖ్యను పెంచిన డీఈవో :** జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల సంఖ్యను 65కి మించ పెంచకూడదని రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ డీఈవోను ఆదేశించారు. అవార్డుల కోసం కేవలం 44 మంది టీచర్లు మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. అవార్డుల సంఖ్యను పెంచాలని మంగళవారం ఉపాధ్యాయ సంఘాలతో జరిగిన సమావేశంలో నాయకులు డీఈవోను డిమాండ్ చేశారు. డీఈవో కూడా స్పందించి అవార్డు సంఖ్యను పెంచే విషయాన్ని జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్న తాధికా రుల దృష్టికి తీసుకెళ్ళి పెంచుతామని హామీ ఇచ్చారు. డీఈవో ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ఇచ్చిన హామీ మేరకు



అవార్డుల సంఖ్యను 63కు పెంచు తూ బుధవారం జాబితాను విడుదల చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అవార్డుల సంఖ్య చాలా చా లా తక్కువ ఉన్నప్పటికీ అనంతపురం డీఈవో ఇచ్చిన హామీ మేరకు అవార్డుల సంఖ్యను పెంచడం పట్ల ఉపా ధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ఘనంగా సన్మానిం చనున్నారు.

**దగ్గర ఉండి ఏర్పాట్లు పూర్తి చేసిన డీఈవో :** జిల్లా విద్యాశాఖ అధికారిణి బి.వరలక్ష్మి గత కొన్ని నెలలుగా పలు అనారోగ్య సమస్యలతో బాధపడు తున్నారు. కాళ్లు కూడా వాపులు రావడంతో నడవడానికి ఇబ్బంది పడుతుంది. అలా ఇబ్బంది పడుతూనే జిల్లా స్థాయి గురుపూజోత్సవం వేడుకలను విజయవంతంగా నిర్వహించడానికి గట్టి చర్యలు తీసుకుంది. వేడుకల నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేసి, ఆ కమిటీ సభ్యులకు అప్పగించిన బాధ్యతలను డీఈవో దగ్గర ఉండి పర్యవేక్షణ చేస్తుంది. అలా జిల్లా స్థాయి వేడుకలను విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంది.

**అందరూ ఆహ్వానితులే : డీఈవో బి.వరలక్ష్మి :** ఈనెల 5వ తేదీ జరిగే జిల్లా స్థాయి గురుపూజోత్సవం (టీచర్స్ డే) వేడుకలకు అందరూ ఆహ్వానితులే. కావున జిల్లాలోని ఎంఈవోలు, హెచ్ఎంలు, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

# తాగునీటి కార్మికుల సమ్మెకు సిపిఎం మద్దతు

అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: జిల్లాలోని వాటర్ సప్లయి కార్మికులకు బకాయి వేతనాలు,సిఎఫ్,ఐఎస్.ఐ చెల్లించాలనా సెప్టెంబర్ 5వ తేది నుంచి చేపట్టిన నిరవధిక సమ్మెకు సిపిఎం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది.జిల్లాలోని శ్రీరామిరెడ్డి,సత్యసాయి వాటర్ సప్లయ్ స్కీముల ద్వారా వేలాధి గ్రామాలకు గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేసుతన్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాం భూపాల్ తెలిపారు.ఈ కార్మకులకు నెల నెల వేతనాలు ఇవ్వకపోవడం వల్ల బకాయిలు పేరుకపోయి కార్మికుల కుటంబాలు అప్పుల్లో కూరుకు పోతు న్నారు.బకాయి వేతనాల కోసం 4 నెలలకు ఒక సారి కార్మికులు సమ్మె చేయ వలసిన పరిస్థితి గత ప్రభుత్వంలో నెలకొన్నది.అదేవిధంగా గత ప్రభుత్వంలో క్వాలీటీ కంట్రోల్ మరియు క్వాలీటి అసెస్మెంట్ పేరుతో స్కీమ్స్ బడ్జెట్ తగ్గిం చడం, కార్మికులను కుదించడం,పని గంటలు పెంచడం వల్ల స్కీములెన్ని కూడా నిర్వీర్యం అయిపోయాయి.సత్యసాయి వాటర్ సప్లయ్ స్కీ మ్కి బడ్జెట్‌కు నిధులు తగ్గించి వేశారు.ఆగస్టు 5న జరిగిన కలెక్టర్ల సమావే శంలో ప్రస్తుత ముఖ్య మంత్రి ఈ వాటరన సప్లయ్ స్కీమ్ పట్ల సాను కూలంగా మాట్లాడారు. అయితే ఇప్పటి వరకు ఉన్న 7 నెలల బకాయి వేతనాలు చెల్లించలేదు.వేతనాలు పిఎఫ్,ఈఎస్ఐ బకాయిల కోసం కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు తక్షణం పరిష్కరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ జిల్లా యంత్రాగాన్ని కోరారు.ఇతర పార్టీలతో సంప్రదించి సమ్మెకు గ్రామీణ ప్రజల మద్దతును కూడగడతామని తెలిపారు.

# సహకార సంఘాలలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోండి

## - జిల్లా సహకార అధికారి అరుణకుమారి



గోడౌన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం



రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారులు

శింగనమల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

సహకార సంఘాలలో ఉన్న వనరులను రైతులు సద్వినియోగం చేసు కోవాలని, సహకార సంఘాల ద్వారా అమ్ముబడుతున్న ఎరువులను రైతులు వినియో గించుకుని సహకార సంఘం అభివృ ద్ధికి తోడ్పాటు అందించాలని, జిల్లా సహకార సంఘం అధికారి అరుణ కుమారి తెలిపారు. ఆమె బుధవారం మండల కేంద్రంలోని శింగనమల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని డివిజనల్ సహకార అధికారి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సహకార సంఘాల్లో ఓ టు హక్కు కలిగిన ప్రతి ఒక్క రైతు తమ ఆధార్‌కార్డు, మొబైల్ నెం బర్, పట్టాదారు పాసుబుక్కు తీసుకుని సహకార సంఘంలోని సిబ్బంది వద్ద కెవైసి నమోదు చేయి ంచుకోవాలని అన్నారు. సహకార సంఘాల్లో ఉన్న సమాచారాన్ని కంప్యూటీ కరణ చేస్తున్నందున ఆన్‌లైన్ నమోదు చేసే సమయంలో జాగ్రత్తగా చేయాలని ఎలాంటి తప్పులు లేకుండా సమాచారాన్ని నమోదు చేసి అక్టోబర్ 2వ తేదిలోపు కంప్యూటీ కరణ పూర్తి కావాలని వారు తెలిపారు. అనంతరం సహకార సంఘం పరిధిలో నిర్మించిన గోడౌన్‌ను పరిశీలించి వెయ్యి మెట్రిక్ టన్నుల గోడౌన్‌ను శింగన మలలో పూర్తి చేయడం జరిగిందని, అవసరమైన వారు సహకార సంఘం లోని అధికారులను సంప్రదించి రైతులు ఉపయోగించుకోవాలని, అదే విధంగా సంఘ అభివృద్ధికి తమవంతు సమాయ సహకారాలు అందించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జ్ రోషన్, జమీర్, సహకార సిబ్బంది రకుల్ సాహెబ్, సూర్య నారాయణరెడ్డి, కుళ్లాయిస్వామి, మసూద్ వలి, రైతులు విజయ్ కుళ్లాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 17లోపు ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

డిసెంబర్ 8న జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ స్కాలర్షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ఆన్‌లైన్ అప్లికేషన్‌ను ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్‌లో ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 17 వరకు అందుబాటులో ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదు వుతూ, కుటుంబ సంవత్సరాదాయం 3.50 లక్షలలోపు ఉన్న విద్యా ర్థులు అందరూ ఈ పరీక్ష రాయుటకు అర్హులు. ఇతర వివరాలకు వెబ్‌సైట్ లోకానీ, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోకానీ సంప్రదించాలని ప్రభుత్వ పరీక్షల కార్యాలయ సంచాలకులు డి.దేవానందరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

### ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

అనంతపురం రూరల్,

సెప్టెం బర్04ప్రభాతవార్త:



ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

అనంత రూరల్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాం బాబును పాములాయి టిడిపి నాయకులు శ్రీనివాసులు,విశ్వనాథ్, రాము, సాయినాథ్,కిష్ట, సిండికేట్ నగర్ టిడిపి నాయకులు బద్దెలమం జునాథ్,బిల్లా నాగరాజు,బుల్లెట్ రఫీ, పుత్తా ఎర్రి స్వామి,కుళ్లాయి బాబు, వీరేష్, రమేష్,పూత్తా రాజా, రమేష్, కిష్ట,బద్దెల మహేష్, కుమార్, పోస శ్రీరాములు,పోస రామాంజి,శివ,అంజినేయులు, ఎస్ఐ రాంబాబును ఆయ న ఛాంబర్‌లో మర్యాదపూ ర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చాం అంద జేసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### క్రికెట్ స్టేడియం సమీపంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుతాం పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

అనంతపురం రూరల్,

సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:



ఆర్‌డిటీ స్టేడియం సమీపంలోని పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్మికులు

అనంతపురం ఆర్‌డిటీ స్టేడియ ంలో నిర్వహించే దులీప్ ట్రోఫి క్రికె ట్ చూడడానికి వచ్చే ప్రేక్షకులు ఎవరు అపరిశుభ్రతకు గురికాకుండా తగు చర్యలు తీసుకుని స్టేడియం సమీపంలోని పరిసరాలను పరిశుభ్ర ంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ ఆదేశిం చడంతో ఆయన ఆదేశాల మేరకు క్రికెట్ వీక్షించడానికి వచ్చే ప్రజలు ఎవరు అపరి శుభ్రతకు గురికాకుండా బుధవారం ఆర్‌డిటీ స్టేడియం లోప ల,చూట్టు పక్కల పరిసరాలను అనంత రూరల్ మండలం కక్కలపల్లి రూరల్,కక్కలపల్లి కాలనీ పంచాయితీ కార్మికులతో శుభ్రం చేయించడం జరిగిందని ఆ పంచాయితీల కార్యదర్శి యు.హిద యతుల్లా తెలిపారు.ఆర్‌డిటీ స్టేడియం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడమేమా కర్_వ్యమని ఆయన తెలియజేశారు.

### రూరల్‌లో 6 నుంచి 12 వరకు సోషియల్ ఆడిట్ గ్రామ సభలు

అనంతపురం రూరల్,సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామాల్లో ఈ నెల 6 నుంచి 12 వరకు సోషియల్ ఆడిట్ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఏపిఓ చంద్రకళ తెలిపారు. 6వ తేది కట్టకిందపల్లి,కొడిమి,ఆకుతోటపల్లి,7వ తేది ఇటుకలపల్లి,8వ తేది చియ్యేడు,ఆలమూరు, కురుకుంట, రుద్రంపేట, ఎన్ఎన్ కుంట,పూలకుంట, కామారుపల్లి, 9వతేదిమన్నీల, 10వతేది కాటీగానిక్వాల్వ,కందుకూరు, 12వ తేది కక్కలపల్లి కాలనీ, కక్కలపల్లి, అక్కంపల్లి, అనంత రూరల్,పాపంపేట,రాజీవ్‌కాలనీ, ఉప్పరపల్లి,సోమలదొడ్డి, తాటిచెర్ల, చిన్నంపల్లి,ఎ.నారాయణపురం,రాచానపల్లి పంచాయితీలో సోషియల్ ఆడిట్ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతందని ఆమె తెలిపారు.

### నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న కె.రాంబాబు

#### మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా. - అనంత రూరల్ మండల ఎస్ఐ కె. రాంబాబు.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:



ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న కె.రాంబాబు

అనంతపురం రూరల్ మండ లం లో శాంతి భద్రతల పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎస్ఐ కె.రాంబాబు తెలిపారు. అనం త రూరల్ మండల నూతన ఎస్ఐగా పిటిసిలో విధులు నిర్వహించే కె.రాంబాబును జిల్లా ఎస్పీ నియమి ంచడంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రాంబాబుకు పోలీసు స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం పలికారు. అదే విధంగా పలువురు రాజకీయ నాయకులు,కుల సంఘాల వారు ఆయన ఛాంబర్‌లో మర్యాదపూ ర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.రాంబాబు మాట్లాడుతూ రూరల్ మండల ంలోని అన్ని గ్రామాల ప్రజలందరికి అందుబాటులో ఉంటు వారికి ఏ సమస్యలు వచ్చిన వాటీని పరిష్కరించి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు.

### ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు

అనంతపురం రూరల్,

సెప్టెం బర్04ప్రభాతవార్త:



ఎస్ఐ రాంబాబుకు శుభా కాంక్షలు తెలుపుతున్న నీరుగంటీ నారాయ ణరెడ్డి.

అనంత రూరల్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాంబాబును జగన్ అభిమాన సంఘం అధ్యక్షులు,కట్టకిందపల్లి వైసిపి నాయకులు నీరుగంటీ నారాయ ణరెడ్డి ఎస్ఐ రాంబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు

అనంతపురం రూరల్,

సెప్టెంబర్ 04ప్రభాతవార్త:



ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైసిపి నాయకులు

అనంత రూరల్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాంబాబును కురుకుంట మాజీ ఎంపిటిసి కిరణ్‌కుమార్‌రెడ్డి, సర్దా ర్(ఆత్మకూరు) ఎస్ఐ రాంబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చాం అంద జేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 2023 ఖరీఫ్, రబీ ఇన్సురెన్స్ ప్రకటించాలి

## - అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20వేలు వెంటనే ఇవ్వాలి - వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించ వద్ద

అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త ప్రతినిధి

ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ గణేనాయక్ భవన్‌లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు అధ్యక్షతన జరిగింది. జిల్లా రైతులు ఎదుర్కొన్న సమస్యలపై రక్షించడం జరిగింది. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ప్రభుత్వంపై విడతల వారీగా పోరాటానికి రైతులతో సంతకాలు సేకరించి సెప్టెంబర్ 9 నుంచి 23 వరకు గ్రామ మండల కార్యాలయం వద్ద ధర్నాలు 25న కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేయాలని జిల్లా కమిటీ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.శివారెడ్డి విరుపాక్షి, రాజారాంరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రెడ్డిపల్లి శ్రీనివాసులు ఇల్లూరు నల్లప్ప సంగప్ప రాప్తాడు పోతులయ్య బి.చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటకొండ చిదంబరమ్మ రమేష్, నారాయణరెడ్డి, జగన్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు పంట పెట్టుబడి సాయం రూ.20వేలు ఇస్తామని తెలుగుదేశ: కూటమి ఎన్నికలలో హామీ ఇచ్చింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వడంతో భారీ మెజార్టీతో ముఖ్య మంత్రిగా చంద్రబాబు అధికా రంలోకి వచ్చారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసి, కష్టాలసుడి గుండంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఎపి రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లు అన్నదాత సుఖీభవ పెట్టు బడి సాయం రూ.20 వేలు, 2023 ఖరీఫ్, రబి ఇన్సు రెన్స్, సమగ్ర ఉచిత పంటల బీమా అములు, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు, ప్రతి ఎకరాకు సాగునీరు, 2 లక్షల వరకు రైతు రుణాలురద్దు చేయాలి వంటి డిమాండ్‌ను చేశారు.



రైతు సంఘం జిల్లా నేతలు

### క్రీడాకారిణికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అభినందన

శింగనమల,

సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



క్రీడాకారిణికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండలం కొండాపురం గ్రామానికి చెందిన తైక్వాండో క్రీడాకారిని యశ్విని రెడ్డి జాతీయ స్థాయిలో తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని యశ్విని రెడ్డికి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అభినందించి, ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో పాల్గొనే పోటీలకు అవసరమయ్యే ఆర్థిక సాయం మొత్తాన్ని ప్రభుత్వం నుంచి అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి పాల్గొన్నారు.

### కెజిబివి కళాశాలకు సీలింగ్ ఫ్యాన్లు వితరణ



'మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహరాజు



కళాశాలకు ఫ్యాన్లు అందజేస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెజిబివి కళాశాలకు కెజిబివి కళాశాల కమిటీ ఛైర్మన్ పెద్దక్క, నాగరాజు దంపతులు బుధవారం 10 సీలింగ్ ఫ్యాన్లు వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహరాజు, ఎంఇఓ-2 శివ ప్రసాద్, కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి, మధు యాదవ్, కెజిబివి సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

### పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతానికై పోరాడండి

#### - జగన్‌మోహన్‌రెడ్డిని కలసిన పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస

అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో



మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో వెన్నపూస రవీంద్రారెడ్డి

.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన వెన్నపూస రవీంద్రారెడ్డి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం రోజు కలిసి కృతజ్ఞతలు తెలి పారు. పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర వ్యాప్తంగా క్రియాశీలకంగా వ్యవహరించాలని, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దిశా నిర్దేశం చేశారు. మాజీ జిల్లా పరిషత్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న అనుభవం పార్టీకి తోడ్ప డుతుందని ఈ సందర్భంగా జగన్‌మో హన్‌రె డ్డి పేర్కొన్నారు. గాంధీ కలలుకన్న గ్రామస్వరాజ్య సాధనకు పార్టీతో సమన్వ యం చేసుకొంటూ కార్యక్రమాలు నిర్వహిస్తామని రవీంద్రారెడ్డి తెలిపారు.

### వరద బాధితుల రెస్క్యూ ఆపరేషన్స్‌కు ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



విరాళాలు సేకరిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఆర్ట్స్ కళాశాల యన్ఎస్ఎస్ విద్యార్థులు విజయవాడ వరద బాధి తుల రెస్క్యూ ఆపరేషన్స్ నిమిత్తం విజయవాడ తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏసిఆర్ దివాకర్‌రెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.ఇ.శ్రీదేవి, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణు ప్రియ, రెడ్ క్రాస్ జిల్లా సెక్రెటరీ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. వాలంటీర్లు భారత్ సాయి, సంతోష్‌నాయక్, అభిషేక్, భాను ప్రకాష్, అర్జున్, అశోక్, చెన్నకేశవ, గణేష్, తిప్పేస్వామి, ధోని సహాయక చర్యలలో పాల్గొ నడానికి విజయవాడకి తరలి వెళ్లారు. రవాణా ఖర్చుల నిమిత్తం ప్రిన్సిపాల్ డా.ఏసిఆర్ దివాకర్‌రెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. విష్ణుప్రియ 2వేలు, అనంత రియాల్టీ మేనేజింగ్ డైరెక్టర్ కట్టా సుబ్రహ్మణ్యం 4వేలు, వాలెంటీర్ల ఆహార ఖర్చుల నిమిత్తం, రవాణ కోసం ఆర్థిక సహాయం చేశారు.

### అవార్డు గ్రహీతలకు అభినందనలు

#### - కాపు టీచర్స్ యూనియన్

అనంతపురం కలెక్టరేట్,

సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



శ్రీనివాసులు



శ్రీలక్ష్మీ

అనంతపురం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా కె.శ్రీనివాసులు, శ్రీలక్ష్మీ ఎంపిక య్యారు. ఈ సందర్భ ంగా వారికి కాపు టీచర్స్ యూనియన్ విభాగం వారు అభినందనలు తెలియచేశారు. ఇందులో భాగంగా కె.శ్రీనివాసులు ఆటల పోటీల విభాగంలో, శ్రీలక్ష్మీ సెకండ్ డేట్ టీచర్ విభాగంలో జిల్లా అధికారులు ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డులను గురువారం ఆర్ట్స్ కళాశా లలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వారు అందుకోనున్నారు. ఈ సందర్భ ంగా వారికి కాపు టీచర్స్ యూనియన్ వారు శుభాకాంక్షలు తెలిపారు.

### పంట సాగు చేసిన రైతులందరూ నమోదు చేసుకోవాలి

#### - మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్

శింగనమల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఏఓ అన్వేష్ కుమార్

మండల వ్యాప్తంగా పంట సాగు చేసిన రైతులందరూ నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. బుధవారం రైతులందరూ వారు సాగు చేసిన పంట వివరాలు, ఎల్‌పిఎం సర్వే నెంబర్ల వివరాలతో వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందిని సంప్రదించి పొలం వద్ద జిపిఎస్ ఆధారంగా పంట నమోదు చేసుకోవాల్సిం దిగా ఆయన కోరారు. ఉదయం పంట నమోదు, మధ్యాహ్నం నుంచి ప్రత్యామ్నాయ పంట విత్తనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

### విందుకు హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సర్పంచు ఓబులేసు కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



విందుకు హాజరైన టిడిపి నాయకులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలం నాయినపల్లి గ్రామ మాజీ సర్పంచు ఓబులేసు ఆహ్వానం మేరకు బుధవారం మండల పరిధిలోని శివపురం పెద్దమ్మ తల్లి దేవస్థానంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె శివపురం పెద్దమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### జూనియర్ డాక్టర్‌కు న్యాయం చేయాలి

#### - కారకులను వెంటనే శిక్షించాలి

అనంతపురం కల్చరల్,

సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న ఐఎఫ్‌టియు నేతలు

అనంతపురం పట్టణంలో బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ంలో కలకత్తా నగరంలో ఆగస్టు 9వ తారీఖున ఆర్జికర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ పిజి చదువుతున్న జూనియర్ డాక్టర్ మీద గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన ఈ సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ కృష్ణకళా మందిరం నుంచి ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ టవర్‌క్లాక్ దగ్గర కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టి యు పట్టణ సహాయ కార్యదర్శి దావిద్ సాంబ, నాగరాజు, మాబు, లింగమ య్య, రైతుకుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యామ్నాయ పంటల కొరకు ఉలవలు,పెసలు పంపిణి

బుక్కరాయసముద్రం

సెప్టెంబర్ 4 ప్రభాతవార్త





రైతులకు సబ్సిడీ ఉలలను అందజేస్తున్న టిడిపి నాయకులు,అధికారులు

ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితుల వల్ల వేరుశనగ,కంది వంటి ముఖ్యమైన పంటలు వేసుకోని రైతులు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను సద్వి నియోగం చేసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ అశోకుమార్ అన్నారు. బుదవారం బుక్కరా యసముద్రం మండల కేంద్రం లోని సచివాలయం 4 వద్ద రైతుభరోసా కేంద్రంలో ప్రత్యామ్నాయ విత్తన ముల్లైన ఉలవలు,పెసలను మండల వ్యవసాయాధికారి శ్యాముసుం దర్‌రెడ్డి, రైతుసేవా కేంద్రం ఇన్‌చార్జ్ అనూషతో కలసి రైతులకు పంపిణ ీచేశారు.80% సబ్సిడితో 10 కేజీల బ్యాగ్ 174 కాగా పెసలు 4కేజిలు బ్యాగు 104రూపాయలు తో 3 కేజీల జొన్నల బ్యాగు 140తో నాణ్యమైన విత్తనాలను ఏపిసీడ్స్ ద్వారా బయో మెట్రిక్ విదానం ద్వారా ప్రభుత్వం అందజేస్తున్నదని రైతులందరు సద్విని యోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులు సూర్యప్రకా ష్‌రెడ్డి,రోటరీపురం ఎంపీటీసి సోమశేఖర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యత్యాసాలు చూపకుండా ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



అదికారులను కలసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

వ్యత్యాసాలు చూపకుండా ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఎంపీడిఓ,మండల తహశీల్దార్ ను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి రేకులకుంట రామాంజినేయులు కోరారు .బుదవారం మండల అదికారులను కలసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ గత ప్రభుత్వంలో పలు ప్రాంతా లను వ్యత్యాసాలు చూపుతూ విభజించుకొని అభివృద్ధికి కుంటుపడిం దన్నారు.ఏ రాజకీయ పార్టీలైనా ప్రభుత్వ ఉద్యోగులతోనే పరిపాలిం చబడుతుందన్నారు.ఉద్యోగులు కర్తవ్యం మరవకుండ ప్రజల్లో అభాగ్యులు ఉంటారని వారి అభ్యర్థనల పట్ల జాప్యం వహించకుండా వ్యవహరించా లన్నారు.మండల వ్యాప్తంగా వీధి దీపాలు,డ్రైనేజుల సమస్యలను పరిష్కరించాలన్నారు.అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రేకులకుంట రామాంజినేయులు తోపాటు నాగరాజు,వెంకటేష్,మారుతి,రెడ్డిపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.